



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 10 జూన్ 2025


# పట్టణంలో చెత్త పై ఆరా..

**: ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ లక్ష్యంగా, నిర్లక్ష్యంపై హెచ్చరికలు జారీ చేసిన సంగారెడ్డి కమిషనర్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలపై సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా 3వ వార్డు సందర్శించిన కమిషనర్, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను చూసి అధికారులపై మండిపడ్డారు. "సానిటేషన్ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం," అంటూ స్పష్టంగా హెచ్చరించారు.

ఇంటింటి చెత్త సేకరణ నిష్కళంగా జరగాలని, సిబ్బంది విధులు విస్మరించరాదని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వీధిలో శుభ్రతే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.

అంతేకాక, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా సంగారెడ్డిని తీర్చిదిద్దేందుకు కట్టుదిట్టమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. పౌరులు, వ్యాపారులు సహకరించి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు.

"ఇదో సామూహిక బాధ్యత. ప్రభుత్వం తమ వంతు చేస్తుంది, ప్రజలు భాగస్వాములు కావాలి," అంటూ కమిషనర్ ప్రజల్లో భాగస్వామ్యం కోరారు. వందరోజుల ప్రణాళికతో పట్టణ ముఖచిత్రం మారేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన గజ్వేల్ ఏసిపి

- అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి
- ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి




మిగతా 4లో




# అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే





- 12 కోట్ల 50 లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ప్రజాసేవలో మరో మెట్టు
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే గూడెం


మిగతా 5లో


# త్వరలో ఆసానికుంట శుద్ధికరణకు చర్యలు

- కుంట చుట్టు మొక్కలు నాటుతాం
- కుంటను పరిశీలించిన పిసిబి ఇరిగేషన్ శాఖల అధికారులు




మిగతా 5లో


# తడి చెత్త పొడి చెత్త పై మహిళలకు అవగాహన

**: మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**




మిగతా 8లో

## రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి అవగాహన సదస్సు తహసీల్దార్ నాగజ్యోతి



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడానికే భూభారతి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిందని నిజాంపేట్ మండల తహసిల్దార్ నాగజ్యోతి పేర్కొన్నారు సోమవారం నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు పాల్గొని రైతులకు భూభారతి పై అవగాహన కల్పించారు అలాగే దరఖాస్తులు స్వీకరిస్తున్న నిజాంపేట్ మండల తహసిల్దార్ నాగజ్యోతి ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్ఐ జాన్సన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి గ్రామ పెద్దలు మండల కార్యాలయ సిబ్బంది సందీప్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీలకు గుర్తింపు - బీసీ కుల గణన ఫలాలను వినియోగించుకుందాం..**

**: నీలం మధు ముదిరాజ్ - శివనగర్ లో 15 లక్షల సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ సంఘం**

**- నూతన భవనం ప్రారంభోత్సవం - ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి ఇచ్చిన సిఎం కు కృతజ్ఞతలు తెలిపిన నీలం**

పటాన్ చేరు మేజర్ న్యూస్ : బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు.





కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,మాజీ ఎంపీటీసీ మహేష్,నీరుడి కృష్ణ, నర్సింలు,అశోక్,అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జంమ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి కె గ్రామంలో సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తాహశీల్దార్ ఆశాజ్యోతి, డిప్యూటీ తాహశీల్దార్ విజయ్ కుమార్,గృహ నిర్మాణ శాఖ ఏఈ లు సౌమ్య టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని వారు సూచించారు జంమ్గి గ్రామానికి 15 ఇండ్లు మంజూరైనట్టు పంచాయతీ కార్యదర్శి సునీల్ సింగ్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ జంమ్గి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, దేవాదాస్,దయానంద్ ,బాలప్ప, లబ్ధిదారులు శోభమ్మ, ఒగ్గు బీరప్ప,పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కేంద్రముదలోని రైతు వేదిక లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం లో బసంత్పూర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారిని మరియు ఉద్యాన శాఖ అధికారిని పాల్గొని రైతులకు పంటల సరళిని వివరించారు యూరియా మరియు డి ఎ పి వాడకం పై అవగాహన కల్పించారు పంట మార్పిడి ఆవశ్యకతపై శిక్షణ ఇవ్వడం జరిగింది పంటల దిగుబడి పెంచే మెలకువలును రైతులకు సూచించారు. వ్యవసాయంలో నూతన ఒరవడులను మరియు నూతన వంగడాల ప్రత్యేకతలను వివరించారు ప్రాంతీయ పంటల యాజమాన్య పద్ధతుల పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉద్యాన అధికారిని మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుపై మెలకువలు మరియు ప్రభుత్వం అందించే సబ్సిడీ పై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి గోద్రెజ్ ఆగ్రోవేట్ కంపెనీ వారు పంట వివరాలను రైతులకు సూచించారు. వాసన్ సంస్థ మెంబర్ అయినా భక్కారెడ్డి సహజ వ్యవసాయం మరియు పలు పంటల విధానంపై అవగాహన కల్పించారు. ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక , బసంత్పూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త విజయలక్ష్మి ,వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల– కంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పద్మ ,ఉద్యాన శాఖ అధికారిని మౌనిక ,వాసన్ సంస్థ మెంబర్ భక్కారెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు శివ,కల్పన, నిఖిల్,దీపిక,భావన,రమేష్ లు, రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ ,ఇటికే పల్లి మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట్ కు చెందిన భోగ రవీందర్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 23,500 రూపాయల చెక్కును సోమవారం హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నివాసంలో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం : తహశీల్దార్ ఏ జి రహీం



మద్దూర్/మేజర్ న్యూస్ : భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కానున్నట్లు మద్దూర్ తహసీల్దార్ ఏజీ రహీం తెలిపారు. సోమవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ద్వారా గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రెవెన్యూ సదస్సులను గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, ఆర్ ఐ అన్వర్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మహాబత్ పూర్ గ్రామంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మహాబత్ పూర్ గ్రామంలో ఆదివారం నాడు కురుక్షేత్రంలో మయూరధ్వజుని త్యాగానికి ప్రతిరూపమే ఆలయాల ముందున్న ధ్వజ స్తంభం అని గ్రామ పురోహితులు శేషరవు మహారాజ్ అన్నారు. శేషరవు మహారాజ్ గారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారం తో ఆదివారం నాడు రాయికోడ్ మండల పరిధిలోని మహాభాత్పూర్ గ్రామం గల హనుమాన్ దేవాలయ వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహాభారతంలో శ్రీకృష్ణుడు, ధర్మరాజు కలిసి మయూరధ్వజుని యొక్క దాన గుణాలను పరీక్షించగా, తన భక్తిని మెచ్చిన శ్రీకృష్ణుడు మయూరధ్వజునికి యుగయుగాలలో ఆలయాల ముందు ధ్వజస్తంభంగా పూజలందుకోవాలని వరం ఇచ్చినట్లు వివరించారు. దాని ఫలితమే దేవాలయాల ముందున్న ధ్వజస్తంభం అని తెలిపారు. ఉదయం నుంచి హనుమాన్ ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక హోమం,పూజలు నిర్వహించారు. గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రచారనాల నడుమ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేషరవు కులకర్ణి, పద్మాకర్ రావు కులకర్ణి,పండరినాథ్ రావ్ పాటిల్,జర్పు గౌండ,ఆర్.క్రిష్ణా,నాగౌండ,బీమన్నా కుర్మా, యాద గౌండ,ఎం. మణయ్య,చాకలి రమేష్ గ్రామ పెద్దలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో రోడ్డు కబ్జా కలకలం

## -మౌనంగా ఉన్న మున్సిపాలిటీ విద్యుత్తు అధికారులు - ఆందోళనలో కాలనీ ప్రజలు






సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డు, ప్రశాంత్‌నగర్ కాలనీలో రోడ్డు కబ్జా ఉదంతం కలకలం రేపుతోంది. కొంతమంది కబ్జాదారులు కాలనీలోని రహదారిని ఆక్రమించడమే కాకుండా, మంజీరా నీటి పైపులైన్‌ను ధ్వంసం చేయడం, విద్యుత్ స్తంభాన్ని కూల్చివేయడం స్థానికులను తీవ్ర ఆవేదనకు గురి చేసింది.

ఇతరుల హక్కులను పరిగణించకుండానే ప్రభుత్వ సదుపాయాలపై తెగబడిన ఈ చర్యలపై సంబంధిత మున్సిపాలిటీ అధికారుల స్పందన లేకపోవడం ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కాలనీవాసులు పలుమార్లు మౌఖికంగా, రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారిలో ఆగ్రహాన్ని పెంచుతోంది.

"ఇది కేవలం రోడ్డుపై ఆక్రమణ కాదు, ప్రజాస్వామ్యంపై దాడి!" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యపై స్పందించిన వార్డు మాజీ కౌన్సిలర్ నాగరాజు, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

కాలనీవాసుల డిమాండ్: కలెక్టర్ జోక్యం చెయ్యాలి ప్రజల తరపున ముందుకు వచ్చిన కాలనీవాసులు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.

**కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు**

మున్సిపాలిటీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ. రహదారిని వెంటనే స్వచ్ఛంగా చేసి తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవడం

ఈ నిరసనలో శ్రీధర్, ఇమ్మానియేల్, రాజేశ్వర్, బసవరాజ్, సాయి చరణ్, రమాకాంత్ వంటి స్థానికులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు కూడ ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రశ్నలు మిగిలేలా చేస్తున్న మౌనం...** ప్రభుత్వ ఆస్తిపై ఇలా ఆగడాలు సాగినా,

**అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు?**

**ఈ మౌనం వెనుక ఎవరెవరి పాత్రలు దాగున్నాయి?**

**ప్రజల హక్కుల్ని ఖాతరు చేయని పరిపాలన ఎటు తీసుకెళ్తుంది?**

ప్రశాంత్‌నగర్ వాసులు ఇప్పటికీ న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయాలనే ఆకాంక్ష వ్యాప్తిలో ఉంది.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఆందోళనకరం!

## -సంగారెడ్డి సర్వే నెం. 374 భూమిలో అక్రమాలు చెలరేగినా.. ప్రభుత్వం చోద్యం చూస్తుందా?





సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెం. 374లో ప్రభుత్వ భూమి పై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారుల వ్యవహారం ఇప్పుడు ప్రజల కళ్లలో శంకలకు దారి తీస్తోంది. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఈ విలువైన భూమిలో ఐదు మంది ప్రైవేట్ వ్యక్తులు నిబంధనలు తుంచేసి, అధికారులను మోసపుచ్చి తప్పుడు సమాచారంతో ఇంటి నంబర్లు పొందారు. ఇండ్లు లేకపోయినా ఉన్నట్టు చూపించి మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు సాదించుకున్నారు. అనంతరం G.O. 59 కింద రెజలరైజేషన్ కోసం దరఖాస్తులు చేసి, అక్రమంగా నిర్మాణాలు మొదలుపెట్టారు. ఇంత పెద్ద అక్రమాన్ని ముడి మొదలు తెలుసుకొని కూడా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిశ్చలంగా చూస్తుండడం శ్రద్ధ కలిగించే అంశం. గతంలో తహసీల్దార్ ఈ విషయాన్ని గుర్తించి, మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాసిన విషయం వెలుగులోకి వచ్చింది. కానీ ఆ లేఖలంతా ఇప్పుడు చెత్త డబ్బాలో పడిపోయాయా? అన్నది ప్రజల్లో నెలకొన్న ప్రశ్న.

కోర్టు పేర్లు, రాజకీయ నాయకుల దౌర్జన్యం అని తెగేసి చెబుతూ, అధికారులు నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ు వాణిజ్య మాఫియా కోసం అధికారులు పాడవుతున్న నాటకమా?

ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్తలు ఎం. శ్రీధర్, డి. త్రివిక్రమ్ రావు, కాసిని వాసు లు రంగంలోకి దిగారు. అక్రమ నిర్మాణాలపై, భూ అక్రమణ నిషేధ చట్టం, మున్సిపాల్టీ చట్టం - 2019, భూభారతి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. చంద్రశేఖర్ కు వినతిపత్రం అందించారు.

**ప్రభుత్వ యంత్రాంగం అసలు పనిచేస్తుందా?**

**తహసీల్దార్ లేఖలకూ, ప్రజల ఫిర్యాదులకూ విలువ లేకుండా పోతే, న్యాయం ఎక్కడ?**

**సర్వే నెం. 374 భూమిని రక్షించే పోరాటం ఇక ప్రజల చేతిలోదేనా?**

ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది కలెక్టర్ కార్యాలయం. ఫిర్యాదులు ఇవ్వడం వరకే బాధ్యత కాదు... చర్యలు తీసుకోవడమే నిజమైన ప్రజా పాలన!

# మట్టి మేధావి సత్తయ్య పుస్తకావిష్కరణ






రామచంద్రపురం మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమం, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అహర్నిశలు తప్పించే శ్రమశక్తి అవార్డు గ్రహీత కొల్లూరు సత్తయ్య జీవిత చరిత్రను వివరిస్తూ రచించిన లి"మట్టి మేధావి సత్తయ్య"/ పుస్తకాన్ని దుబాయిలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. దుబాయిలో గల్ఫ్ అంబేద్కరైట్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో భారతదేశ మహనీయులైన చత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెల్లాపూర్ తాజా మాజీ కౌన్సిలర్, పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫీ అండ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ ఫౌండర్ కొల్లూరి భరత్ ను వక్తగా ఆహ్వానించారు. ప్రధానంగా కార్మి క, శ్రామిక వర్గానికి శివాజీ, పూలే, అంబేద్కర్లు చేసినటువంటి పోరాటాలు, ఉద్యమాలు,కృషిని దుబాయ్ కార్మికులకు తెలియజేసేందుకోసం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య జీవిత చరిత్రను వివరిస్తూ రచయి-ుత,జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ రచించిన మట్టి మేధావి సత్తయ్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భరత్ మాట్లాడుతూ అస్పృశ్యత, అసమానతల నిర్మూలన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఎనలేనివని, సమానత్వమే ఆయన ఆయుధంగా మార్చుకుని చివరి శ్వాస వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

## పోటిరెడ్డిపల్లి రైతుల భూములను కొల్లగొట్టిన మాఫియా

## - 300 కోట్ల ప్రభుత్వ భూమి స్కాం!








సంగారెడ్డి, మేజర్ న్యూస్ : పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని రైతులు ప్రభుత్వం అప్పగించిన అసైన్డ్ భూములను కొంత మంది మోసపూరిత వ్యక్తుల చేతిలో కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సర్వే నంబర్లు 153/ఏ, 154, 155/ఏల పరిధిలోని దాదాపు 150 ఎకరాల ప్రభుత్వ భూమి ముంబాయి హైవేకు అనుకుని, పోతిరెడ్డిపల్లి నుండి కొత్తలాపూర్ శివారు వరకూ విస్తరించి ఉంది. ఈ భూమిని సాగర్, వెంకట్, జైపాల్ రెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు కలిసి, బీద రైతుల నుంచి ఎకరాకు రూ. 60 లక్షల చొప్పున కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. అయితే, ఆ భూమిని కొంతకాలానికే ఎకరాకు రూ. 2 కోట్ల చొప్పున మళ్లీ అమ్మడం జరిగింది. రైతులకు కొన్ని మొత్తాలు ముందుగా చెల్లించినా, మిగిలిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని స్థానిక రైతులు వాపోతున్నారు.

**30 ఇండ్ల నిర్మాణం - ప్రభుత్వ అనుమతులు ఎలా వచ్చాయి?**

రైతుల భూముల్లో ఇప్పటికే 30 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యిందని సమాచారం. ఈ నిర్మాణాలకు సంబంధించిన ప్రభుత్వ అనుమతులు, ఎన్ ఓ సి లు ఎలాంటి ప్రాసెస్ ద్వారా వచ్చాయన్నదే ఇప్పుడు ముఖ్యమైన ప్రశ్న.

**మున్సిపల్ కార్యాలయం, సంగారెడ్డి ఈ భూములకు పర్మిషన్లు ఎలా జారీ చేసారు?**

ఎచ్ ఎం డి ఏ అనుమతులు ఎలాంటి ఆధారాలపై మంజూరు చేశారన్నది స్పష్టత లేని అంశంగా ఉంది.

అంతేకాక, ప్రైవేట్ లాయర్లను రంగంలోకి దించి రైతులను బెదిరించడం ద్వారా ఒత్తిడి తెచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు.

పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమి స్కాం - స్పందించని అధికారులు

ఇది ఒక సాధారణ భూవివాదం కాదు. ఈ వ్యవహారం మొత్తం దాదాపు రూ. 300 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్కాంగా అభివృద్ధి చెందింది. గత ప్రభుత్వ కాలంలో అధికారుల అండతో ఈ మోసాలు జరిగినట్టు చెబుతున్నారు. అప్పట్లో రైతులు సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు చేసినా, ఎటువంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతులకు న్యాయం జరిగేనా?**

ఈ విషయంపై బాధిత రైతులు ప్రభుత్వాన్ని జోక్యం చేసుకుని విచారణ చేయాలని, మోసపూరితంగా వ్యవహరించిన వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, అలాగే నిరుపేద రైతులకు తిరిగి భూములు అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు మరల జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానించిన

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలానికి నూతనంగా ఇటీవల తహశీల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన ఆశాజ్యోతి గారికి రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య మరియు నాయకులు దేవదానం సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆశ జ్యోతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా రైతులు తమ సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయం వచ్చి తెలుపాలన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఒక వరం



చౌటకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరథ్. పుల్కల్ మేజర్ న్యూస్‌బీ చౌటకూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహలి గారి ఆదేశానుసారం లిచౌటకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ ,ఎంపీడీవో , హౌసింగ్ ఏఈ , వివిధ గ్రామాల కార్యదర్శి లు ఆధ్వర్యంలో ఇందిరమ్మ. ఇండ్లకు శంకుస్థాపన చేసి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది,ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ అని సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి నిరుపేదలకు ప్రోత్సహించే విధంగా వారి మేలుకొరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈశ్వర్ గౌడ్ , శ్రీహరి , బీసీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ ,లింగంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు, వెండి కోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు పత్తి రాములు , కాంగ్రెస్ కార్యకర్తలు, వెంకట కృష్ణాపూర్ గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ పిసిసి మండల అధ్యక్షులు గణేష్ , గ్రామ అధ్యక్షులు శేఖర్ , తాగుదాం పల్లి గ్రామంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా , రేషన్ పాషా , భాను ,కృష్ణ కాంత్ , జమాల్ సాబ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామంలో మాజీ సర్పంచ్ పార్టీ అధ్యక్షులు బాలగౌడు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ,

# రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన గజ్వేల్ ఏసిపి

- అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి
- ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి



గజ్వేల్, మేజర్ న్యూస్ : రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతూ.. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి సూచించారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు.



ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, రెండు పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో పిల్లల్ని చేర్పించండి : విద్యార్థులే పాఠశాలలకు పట్టుకొమ్మలు




గజ్వేల్, మేజర్ న్యూస్ :ప్రభుత్వ బడులలో పిల్లల సంఖ్య పెంచడానికి తల్లిదండ్రులని చైతన్యం చేయడానికి టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామంలో టిపిటిఎఫ్ బడిబాట ప్రచార కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు రామచంద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య నమోదు పెంపుకై ఈ కార్యక్రమం గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులే పాఠశాలలకు పట్టుకొమ్మలని విద్యార్థులు ఉన్నప్పుడే పాఠశాలలు సమర్థవంతంగా నడుస్తాయని ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కళాజాత టీం నాయకులు అక్కారం సత్తయ్య మాట్లాడుతూ.. మాటకంటే పాట బలమైనదని పాటల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపుకై కళాజాత కార్యక్రమాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జోన్ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కళాజాత కార్యక్రమాన్ని ఆదరిస్తున్నందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. టిపిటిఎఫ్ బడిబాట ప్రచార కార్యక్రమంలో భాగంగా కొలుగూరు గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి బడిబాట ప్రచారాన్ని ఆలోచించి బడి ఈడు కలిగిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్య సాగర్ సీనియర్ నాయకులు రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు పాప గారి పాపిరెడ్డి, నేతి శంకర్, పంబాల ఎల్లయ్య, కటకం రాజయ్య, పిల్లి రాములు, దమ్మని మల్లయ్య, నర్సిములు గౌడ్, ఆకుల శ్రీనివాస్, పురాణం శ్రీనివాస్, కరుణాకర్, స్వర్గం రాజేషం, వేణు, మహేందర్ రెడ్డి, యాదయ్య, భాస్కర్,సురేష్, నాగస్వామి, శ్రీనివాస్, పాఠశాల బృందం ప్రధానోపాధ్యాయులు లత, మంగేశ్వరి, ప్రణిత, శివలింగం, ప్రసాద్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా : గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి




గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 31 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 31 మందికి 31,000 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# పెద్ద శంకరంపేటలో భారీ వర్షం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో సోమవారం భారీ వర్షం కురిసింది.. ఉదయం దాదాపు 5 గంటల నుండి 10 గంటల వరకు వర్షం కురిసింది.. దీంతో పెద్ద శంకరంపేటలోని పలు మురికి కాలువలు పొంగి పోర్లడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. అంతర్గత రహదారులు చిత్తడి చిత్తడిగా మారాయి.. పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.. ప్రాథమిక పాఠశాల ఆవరణలో భారీగా నీరు చేరింది.. భారీగా వర్షం కురియడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. పలువురూ రైతులు వ్యవసాయ పనులు లో నిమగ్నమయ్యారు.

# రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో పిఎసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు 50% సబ్సిడీపై జీవ విత్తనాలను సోమవారం పేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ.. పిఎసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేశారు.. పిఎసిఎస్ కార్యాలయంలో జిలుగు విత్తనాలు అందుబాటులో ఉంటాయని రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.. రైతులు వరి వేసే పొలాలలో జీలుగు విత్తనాలను వేసుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు వినీత్ అఖిల్. మమత పిఎసిఎస్ సీఈఓ రవీందర్. ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**✦ 12 కోట్ల 50 లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ✦ ప్రజాసేవలో మరో మెట్టు**
**✦ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే గూడెం**



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం మరియు మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి దేవాలయం నుండి ,గుమ్మడిదల వరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు, కొత్తపల్లి నుండి నాగిరెడ్డి గూడ మీదుగా శివాయి కూడా వరకు కోటి 80 లక్షల రూపాయలతో చేపట్టిన బీటి రోడ్డుకు, మరియు కొత్తపల్లి వరకు రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు, రామిరెడ్డి బావి నుండి కానుకుంట - వీరారెడ్డి పల్లి ఇతర గ్రామాలకు రెండు కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు, కానుకుంట నుండి సికిండ్లపూర్ దేవాలయం వరకు ఒక కోటి 85 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తో చర్చించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగ్యస్వాములు అయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని మరో మారు గుర్తు చేశారు ఆయన, రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ-



భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో ఆసానికుంట శుద్ధికరణకు చర్యలు

*✦ కుంట చుట్టు మొక్కలు నాటుతాం ✦ కుంటను పరిశీలించిన పిసిబి ఇరిగేషన్ శాఖల అధికారులు*



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఆసానికుంట పూర్తిగా కాలుష్యం గా మారిందని స్థానికుల ఫిర్యాదులతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది.ఈ మేరకు సోమవారం రాష్ట్ర కాలుష్య మండలి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... పిసిబి ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్ కుమార్, ఇరిగేషన్ ఏ ఈ ప్రసాద్ ఆసానికుంటను పరిశీలించారు. ఆసాని కుంటలోకి వచ్చే రసాయన వ్యర్థ జలాలను తొలగించి కుంటను శుద్ధికరణ చేసే చర్యలను తీసుకోనున్నట్లు వారు అధికారులు పేర్కొన్నారు. కాలుష్యమయంగా మారిన కుంటను పూర్తిగా శుద్ధికరణ చేసి పునర్ వైభవాన్ని తీసుకొస్తామన్నారు. ఎస్ టి ఎఫ్ ఏర్పాటుచేసి కాలుష్య జలాలను అరికడతామన్నారు. కుంట చుట్టు పర్యావరణాన్ని పెంపొందించేలా మొక్కలు నాటే చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కుంట శుద్ధి కర్ణ చర్యలు ప్రారంభిస్తామని ఇరిగేషన్ పిసిబి అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమల అధ్యక్షుడు, థర్మల్ డైరెక్టర్ ఆనంద్ రావు, మెంబర్ సెక్రెటరీ రాయుడు, ఇరిగేషన్ పిసిబి శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## : ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి జయప్రసాద్

సిద్దిపేట:మేజర్ న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని ప్రజలు,కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు జిల్లా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి జయ ప్రసాద్.సోమవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా సెక్రటరీ మిలింద్ కాంబ్లే తో కలిసి జడ్జి జయప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 14,464 పెండింగ్ కేసులున్నాయని వాటిలో రాజీమార్గం ద్వారా పరిష్కరించదగినవి 2,441 కేసులను గుర్తించామని చెప్పారు.ఇంకా కోర్టుకు గాని పోలీస్ స్టేషన్ కు గాని వెళ్ళని కేసులు ఏమైనా ఉంటే ఆయా ప్రాంతాల ప్రజలు ఆయా స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థను,జిల్లా స్థాయిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను



సంప్రదించి జూన్ 14న రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.

# రాంపూర్ లో బడిబాట కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం బడి బాట కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్లి ఉన్నత పాఠశాలలో ప్రత్యేకతల గురించి వివరించి విద్యార్థులను జి.ప.ఉ.పా.లో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి,కోరడం జరిగింది.బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 18 మంది విద్యార్థులు నమోదు అయ్యారని, తల్లిదండ్రుల సహకారంతో తమ పిల్లలనుప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు ఈశ్వరయ్య, అర్జున్,సుకన్య,నరేష్, చంద్రకాంత్,కుమారస్వామి, పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల నూతన ఎస్సైగా

## బాధ్యతలు స్వీకరించిన లవ కుమార్



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలంలో ఇంతవరకు విధులు నిర్వహించిన శ్రీకాంత్ సంగారెడ్డికి బదిలీపై వెళ్లగా, అతని స్థానంలో లవ కుమార్ ఆదివారము బాధ్యతలు స్వీకరించినారు .ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ ,!ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ,ప్రజల ఎడల బాధ్యత నిర్వహిస్తామని, జూదం దొంగతనాలు ,స్మగ్లింగ్ విషయాలలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు ప్రజలకు సహకరిస్తే, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి

## : జిల్లా విద్యాధికారికి టీయూడబ్ల్యుజే వినతి



సంగారెడ్డి, మేజర్ న్యూస్ : ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం రాయితీతో ఉచిత విద్య అందించేలా జీవో జారీ చేయాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యుజే) ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి విలేకరులు పాటిస్తున్న పాత్రను దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబాలకు ప్రభుత్వ పక్షాన సాయంగా ఉచిత విద్య కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డీఈవో దీనిపై సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రవి, ఆరిఫ్, నాగరాజు గౌడ్, సిద్దిక్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# నిరుపేదల కొరకే ఇందిరమ్మ ఇండ్లు





పుల్కల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి.... పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల కేంద్రం పుల్కల్ మండల పరిధిలోని కోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవడం జరుగుతుంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూస్తామని మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో మండల్ ఇంచార్జి Mpdo శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్ యువజన కాంగ్రెస్ నాయకులు అత్మూరి రవీందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనంతరావు, మనయ్య, సెక్రటరీ భార్గవి, బయప్ప, సంగయ్య దశరథ గ్రామ ప్రజలు పాల్గొన్నారు పుల్కల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయినీ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బచ్చుమల్ల ఉదయ్ కుమార్, గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, పాండరి, సుమన్, పెంటయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మాన్సూన్ రెగట్టా షురూ

## తొలి రోజు తెలంగాణ సెయిలర్ల సత్తా



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్లో 16వ ఎడిషన్ మాన్సూన్ రెగట్టా సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం ఏడు విభాగాల్లో 127 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. తొలి రోజు ఆహ్లాదరకమైన వాతావరణంలో తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్-19 మిక్స్డ డబుల్ క్లాస్లో తనుజా కామేశ్వర్‌శ్రవణ్లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. తొలిమూడు రేసులనూ గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచారు.ఇదే విభాగం లో రాష్ట్రానికే చెందిన దీక్షిత కొమ్మరవెల్లి గణేష్ పీర్కట్ల రెండో స్థానంలో నిలిచారు. సబ్-జూనియర్ బాలుర విభాగంలో లోకల్ సెయిలర్ రిజ్వాన్ మహమ్మద్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం లో నిలిచి ఆకట్టుకున్నాడు. తమిళనాడుకు చెందిన కృష్ణ రెండో స్థానంలో ఉన్నాడు. బాలికల విభాగంలో లాహిరి కొమరవెల్లి తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి రెండు రేసుల్లో చివరి వరకు ఆధిక్యంలో నిలిచినప్పటికీ లాహిరి స్వల్ప తేడాతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. అగ్రస్థానంలో నిలిచిన శ్రేయ ఆసియా, ప్రపంచ చాంపియన్షిప్స్లో శ్రేయ కృష్ణ ఫేవరెట్గా ఉంది. లాహిరి త్వరలో మలేసియాలో జరిగే లాంగ్కావి యూత్ ఇంటర్నేషనల్ పోటీలకు వెళ్లనుంది. ఇక, అండర్-19 జూనియర్స్ 29ఇఆర్ స్కిఫ్ క్లాస్లో గోవాకు చెందిన నేవీ యూత్ టీమ్ (ఎన్వైఎస్సీ): ఆటగాళ్లు కార్తీక్ కొర్రోల, హృదయ్ రెండు రేసులు గెలిచి ఆధిపత్యం చెలాయించారు. బాలుర అండర్-19 లేజర్ ఫ్లీట్లో ఎన్వైఎస్సీ గోవాకే చెందిన శరణ్య యాదవ్ మూడు రేసులూ గెలిచి అగ్రస్థానంలో నిలిచాడు.



**తొలి రోజు ఫలితాలు :**

**సబ్ జూనియర్స్ బాలికలు:** శ్రేయ కృష్ణ (తమిళనాడు),2 పాయింట్లు, లాహిరి కొమరవెల్లి (తెలంగాణ): 4 పాయింట్లు, చంద్రలేఖ తర్తారీ (తెలంగాణ): 14 పాయింట్లు

**సబ్ జూనియర్ బాలురు:** రిజ్వాన్ మహమ్మద్ (తెలంగాణ): 7 పాయింట్లు , కృష్ణ (తమిళనాడు): 8 పాయింట్లు , రవి నాయక్ (తెలంగాణ):10 పాయింట్లు

**జూనియర్స్ అండర్-19 మిక్స్డ డబుల్స్:** తనుజా శ్రవణ్ (తమిళనాడు): 2 పాయింట్లు, దీక్షిత గణేష్ (తమిళనాడు): 4 పాయింట్లు, సమృాఎద్ధిపార్థ్ (మధ్యప్రదేశ్): 5 పాయింట్లు,

**జూనియర్స్ అండర్-19 బాలుర స్కిఫ్స్:** హృాఎదయ్ కార్తీక్(ఎన్వైఎస్సి గోవా):2 పాయింట్లు, విక్రమ్ శివమ్ (ఎన్వైఎస్సీ గోవా): 4 పాయింట్లు , అజయ్ గజ్జి సత్యం ఝూ(ఎన్వైఎస్సీ గోవా): 5 పాయింట్లు,

**అండర్-18 లేజర్ బాలురు:** శరణ్య జాదవ్ (ఎన్వైఎస్సీ గోవా):2 పాయింట్లు, రామకాంత్ (ఎన్వైఎస్సి గోవా): 3 పాయింట్లు వాసు చంద్రవంశీ (ఎన్ఎస్ఎస్ భోపాల్, మధ్యప్రదేశ్): 4 పాయింట్లు

## కవయిత్రి 'స్వాతి'కి వంశీ పురస్కారం!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :'సిరితలపుల శతకం'- కవయిత్రి స్వాతి జంగా (సింగపూర్)తొలి ఆటవెలది పద్యరచన. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉంటూ పద్యరచన నేర్చుకని ఈ కవిత్వాన్ని స్వాతి రాయడం విశేషం. 2022లో అక్కడ విడుదలైన ఈ కవిత్వాన్ని నేడు ఇక్కడ తొలిసారి వంశీ విజ్ఞానపీఠం వేదికపై చిక్కడపల్లి త్యాగరాయగానసభలోఆవిష్కరించారు. అమ్మప్రేమ,బాల్యం,స్నేహితులు,ప్రేమ,కుటుంబ బంధాలు ...ఇలాపలు అంశాలపై ఆమె పద్యాలు రాసారు.'వంశీ ప్రవాస భారతీయ సాహితీపురస్కారాన్ని' ఈ సందర్భంగా సంస్థ ఆమెకు బహుకరించి ఆత్మీయంగా సత్కరించారు. వేగ్నేశ ఫౌండేషన్ వికలాంగుల సంక్షేమ సంస్థకు అమెరికాలో మూడు నెలల పాటు పాటలు పాడి నిధులు సేకరించిన వైయస్ రామకృష్ణ బృందం ఈ వేదికపైపాటలను పాడి అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ కేంద్రమంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి హాజరయ్యారు. డా.వోలేటిపార్వతీశం,డా.కేవీ కృష్ణకుమారి,వాణి ఉప్పుల,శ్రీపేరి-అతిథులుగా హాజరై స్వాతిని అభినందించారు.

## యుపిఏస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః యుపిఏస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు ఏక్కడ ఏలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి ప్రత్యేకంగా జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికార,సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో యుపిఏస్సీ అబ్జర్వర్ అండర్ సెక్రెటరి సి. లక్ష్మి శ్రీనగేష్,ఏ.సి.పి. బాస్కర్, సూపర్‌వైజర్లు,ఎల్.ఐ.ఓస్.,సూపర్‌వైజర్లు,రూట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌ను కలిసి ఘనంగా సత్కరించిన హెస్.ఎస్.సి.ఎస్. ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల అమ్మకాలు,డ్రగ్స్ తర లింపుపై నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్ ఉక్కుపాదం మోపడం, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తగిన అవగాహన కల్పించి,వారిని మంచి మార్గంలోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకుగాను దుబాయి దేశం పోలీసులు నిర్వహించిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌కు "ఎక్సలెన్స్ ఇన్ యాంటీ-నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్.సి.ఎస్.సి.) సెక్రెటరి జనరల్ సి. శేఖర్‌రెడ్డితోపాటు ఇతర ప్రతినిధి బృందం ప్రశాంత్‌కుమార్,శ్రీకాంత్, ప్రవీణ్ తంగళ్ళ,నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్‌లు మర్యాదపూర్వకంగాకల్సి శాలువాకప్పి,పూలబొకే అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

## జాయింట్ డైరెక్టర్ పెన్షన్ పేమెంట్ యూనిట్ నూతన ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా జాయింట్ డైరెక్టర్ పెన్షన్ పేమెంట్ యూనిట్ ఆఫీస్ నూతన కార్యవర్గం ప్రతినిధుల బృందం సోమవారం మర్యాద పూర్వకంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సీనికల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీకూడ నూతన కార్యవర్గాన్ని అభినందించారు.




## మార్కులే కాదు బాలల సంపూర్ణ వికాసం ముఖ్యం-ప్రొ.కోదండరాం



ముషీరాబాద్,మేజర్న్యూస్ :ముషీరాబాద్,మేజర్న్యూస్ : మార్కులే ముఖ్యం కాదని, బాలల సంపూర్ణవికాసం ముఖ్యమని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. చదువుతోపాటు వారికి ఇష్టమైన రంగంలో ఎదిగేందుకు పారెంట్స్ సహకరించాలని, చదువు సరిపడనపుడు తమకు ప్రతిభ ఉన్న రంగంలో కెరీర్ పెంచుకునేలా సహకరించాలని కోరారు. టెన్త్‌లో ప్రతిభచూపిన విద్యార్థులను ఆయన అభినందించారు.రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం (తెలంగాణ) యువజన విభాగం ఆధ్వర్యంలో7 పదోతరగతిలో7 అధిక మార్కులు సాధించిన 250మంది విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను బిర్లా ప్లానిటోరియం భాస్కర్ ఆడిటోరియంలో ప్రదానం చేసారు. గత 11యేళ్ళుగా సంస్థ ఈ పురస్కారాలను అందిస్తుందని తెలిపారు.పెద్దభట్ల భరత్ (యువజన సంఘం అధ్యక్షులు), కడపల్ల సోమేశ్వర్(ప్రధానకార్యదర్శి) ఈ వేడుకను సమన్వయం చేసారు.నాయికోటి మహేశ్, టి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.పటోళ్ళసంగమేశ్వర్ (సంఘం అధ్యక్షులు) విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పి.ఉమామహేశ్వరి,ఎం.సోని,అంకిత,ప్రణయ, హర్షిత,,తేజస్విని,హరణ్య,క్రిషిక,,కే.మహదేవ్,,శ్రీవాణి,.పంతులశరణ్య,హన్సిక, రుద్రశెట్టి.గీతికాశ్రీ,పులిమశెట్టి ఓంకారేశ్వర్ -తదితరులు ప్రతిభాపురస్కారాలను అందుకున్నారు.

## బేగంపేట్ ప్యాట్నీ కాంప్లెక్స్‌వద్ద ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికార బృందం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో హైడ్రా బృందం,బేగంపేట్ టిటిఐ సమీపంలోని నాలాకు అనుకుని ఉన్న పట్నీ కాంప్లెక్స్‌వద్ద అక్రమంగా ఆక్రమణలను తొలగించారు. ఈ పనుల సమయంలో ఒక అల్ల నేరుడు చెట్టు, రావి చెట్టు ప్రమాకరమైన స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత అధికారులనుంచి అవసరమైన అనుమతులు తీసుకున్న అనంతరం ఈ రెండు చెట్లను వేటా ఫౌండేషన్ సహకారంతో విజయవంతంగా మరో చోటికి తరలించారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు ఎంతో నిబద్ధతతో వ్యవహారించి, విజయవంతం చేశారు. ఈ కార్య క్రమంలో నగర ట్రాఫిక్ నార్త్ జోన్ ట్రాఫిక్ -1 ఏ.సి.పి. జి. శంకర్‌రాజు, కంటోన్మెంట్ బోర్డు సూపరింటెండెంట్ దేవేందర్, బేగంపేట్ ట్రాఫిక్ః ఇన్‌స్పెక్టర్ ఏ. రమేష్,ఆర్.ఎస్.ఐ. ఏ. ఆశోక్‌రెడ్డి, పి. శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - ౨౦౦౨ - ౨౦౦౩ పదవ తరగతి విద్యార్థులు

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ లో 22వ వసంత లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొండాపూర్ స్కూల్లో నిర్వహించారు. 2002- 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయ పలకరింపుతో కలుసుకోవడం ఆనందాన్నిచ్చింది. వారికి అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఎవరు ఏ స్థాయిలో స్థిరపడ్డ 22 వసంతాల తర్వాత అందరూ కలిసి తాము చదివిన పాఠశాలను సందర్శించి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. క్లాస్మేట్స్ అందరూ గ్రూపు తయారు చేసుకుని ఫోన్లను





ఎప్పటికప్పుడు వారి బాగోగులు తెలుసుకొని ఎవరికైనా ఇబ్బంది వస్తే అందరి కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని. నాడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు.

# రెవెన్యూ సదస్సులను సందర్శించిన తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి

## - డివిజన్ మొత్తం లో 2183 దరఖాస్తులు - సాదబైనామా మరియు పి ఓ టిల పై ఎక్కువగా దరఖాస్తులు



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మండలం లోని, కిష్టపూర్ 70 మరియు వెంకటాయపల్లీ 30. దరఖాస్తులను స్వీకరించినట్లు ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు.గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తూప్రాన్ ఆర్. డి.ఓ పరిశీలించి అనంతరం కిష్టాపూర్ వెంకటయ్య పల్లి గ్రామాల్లో పర్యటించి మాట్లాడుతూ ఇప్పటి వరకు తూప్రాన్ డివిజన్ మొత్తం లో 2182 దరఖాస్తులు వచ్చాయని దీనిలో సాదాబైనామ మరియు పి ఓ టి దరఖాస్తులే ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలతో మరియు రైతులతో మాట్లాడుతూ వారు ఇచ్చే భూ సమస్యల యొక్క దరఖాస్తు ను పరిశీలించి, సదస్సు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారుల కు ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి వారి భూ సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.

రెవెన్యూ సదస్సులో వచ్చే సాదబైనామా మరియు పి ఓ టి దరఖాస్తులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు పరిష్కారం చూపుతామని తెలిపారు. కాస్తు (ఫిజికల్ పోజిషన్ ) లో ఏదైనా తగాదాలు ఉంటే సివిల్ కోర్టు ను ఆశ్రయించాలని, ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది విలేజ్ సెక్రటరీ రైతులు తదితరులు పాల్గొన్నారు,

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం

## : మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ సర్పంచుల ఎన్నికలలో అధిక స్థానాలు గెలిచి మండలంలో బిజెపి జెండా ఎగరవేస్తామని మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ త్వరలో



జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ 4 వ విడత సామాజిక తనిఖీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మహాత్మాగాంధీ 4వ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ఏపీడి రంగాచార్యులు,డివిఓ శ్రీహరి, ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 1-2024 నుంచి మార్చి 31-2025 గాను మండలంలోని14 గ్రామాలలో ఎనిమిది రకాల పనులు ల్యాండ్ లెవెలింగ్,ఏంఏ ట్యాంక్,ఫారం పౌండ్, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్టికల్చర్,క్యాటర్ షెడ్, గాను 3 కోట్ల 37 లక్షల రూపాయలు ఖర్చుయినట్లు సమావేశంలో తెలిపారు. అనంతరం ఫారం పౌండ్ గురించి కూలీలతో కాకుండా యంత్రాలతో పనిచేశారని ఎస్ఆర్పి నాగరాజు ఆరోపించగా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఉపాధి హామీ కూలీలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తప్పుడు సర్వే తో గ్రామ ఉపాధి కూలీలను ఇబ్బందులకు గురి చేశారని సమావేశంలో ఆయన ను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంపీఓ ప్రవీణ్, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఏఎస్ డివివోసంపత్,జె క్యూసిఅరుణ,ఏపీవో శ్రీనివాస్, మాజీ ఎంపీపీదేశెట్టి సిద్ధ రాములు, టీఏలురవితేజ,శశిరేఖ,మమత,పిఆర్ఏశరత్ పవన్,సిఓ శ్రీధర్ రెడ్డి,అనిల్ కుమార్,పిఆర్ఎస్టి రవీందర్,రెడ్డి శెట్టి,రవీందర్ నాగరాజు శ్రీశైలం,ఆయా గ్రామాల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారిని అంగన్వాడీలో చేర్పించాలి : చిన్న శంకరంపేటలో ఇంటింటి ప్రచారం

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు ఉన్న చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమ్మ ఒడి అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి భవిష్యత్తును చూపాలని, చిన్నారులకు ఓనమాలు అర్థమయ్యే విధంగా నేర్పిస్తామన్నారు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సమతుల్య పౌష్టిక ఆహారాన్ని ఉచితంగా అందిస్తామని పలు సూచనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కల్వకుంటలో భూభారతి రెవెన్యూ సదస్సు






రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు,భూ సమస్యలు ఉన్న రైతులు తమ ఆర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గ్రామాల్లో భూభారత రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని.ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల12 తారీకు వరకు మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగుతుందని భూ సమస్యలు ఉన్నటువంటి రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం గౌడ సంఘ సభ్యులు ఎల్లమ్మ ఆలయ స్థలం చింతల లక్ష్మి, పేరు మీద ఉన్నందున తిరిగి గౌడ సంఘంపై రిజిస్టర్ అయ్యేలా కృషి చేయాలని వినతి పత్రాన్ని అందించారు. గత కొన్ని ఏళ్లుగా ఉన్నటువంటి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతీ,ఇమద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,ఆపరేటర్లు రాజు,కరుణాకర్,కళ్యాణ్, నర్సింలు,నవీన్,గ్రామస్తులు చింతల స్వామి, నారా గౌడ్, గౌడ కులస్తులు బొజ్జ శ్రీనివాస్ గౌడ్, గన్నారం వెంకట్ గౌడ్, బొజ్జ బిక్షపతి గౌడ్, భాస్కర్ గౌడ్,రమేష్, జీడి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# బైక్ పై నుండి పడి వ్యక్తికి గాయాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : బైక్ పై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుంట గ్రామానికి చెందిన కాసులబాద్ కిష్టయ్య బైక్ వస్తున్న క్రమంలో కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించి గాయాలైన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే తలకు గాయాలయ్యాయి అన్నారు.

# రామాయంపేట మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

## - రామాయంపేట ట్రాన్స్కో ఏఈ తిరుపతిరెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న 133 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా, నేడు రామాయంపేట మండల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు రామయంపేట ట్రాన్స్కో ఏఈ తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 133 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా ఆగిపోనుందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తిరిగి 11 గంటలకు తిరిగి విద్యుత్ ప్రసారం జరుగుతుందని ఆయన వివరించారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఏఐ, రోబోటిక్ ల్యాబ్ ప్రారంభోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో సంగారెడ్డి జిల్లా అదనపు సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఏ. సంజీవరావు ప్రారంభించినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏఎస్పి మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులందరికీ ఏఐ, రోబోటిక్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. సదాశివపేట పట్టణంలో మొదటిసారిగా జీనియస్ స్కూల్లో ఏఐ, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మాల పోచమ్మ తల్లికి బోనాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మాలపోచమ్మ తల్లికి మాల కులస్తుల ఆధ్వర్యంలో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మృగశిర కార్తి రోజున మాల పోచమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పిస్తామన్నారు. అమ్మవారి కృపతో ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల పోచయ్య, టంకరి ప్రశాంత్, గుడ్ల శ్రీకాంత్ టంకరి లక్ష్మణ్,బత్తులరాములు, బ్యాగరి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై మహిళలకు అవగాహన

### : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఒక్క అడుగు మార్పు అనే నినాదంతో జూన్ రెండు నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు వంద రోజులు పాటు ప్రత్యేక పారిశుధ్య మరియు అభివృద్ధి పనుల ప్రణాళికలో భాగంగా తూప్రాన్ పరిధిలోని 12 వార్డులో నర్మదా స్వీట్స్ పక్కన ఓపెన్ మురికి కాలువను జెసిపి సహాయంతో శుభ్రపరచడం , పలు వార్డులలో పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది అనంతరం 14వ వార్డులో తడి పొడి చెత్తను వేరు చేసి అక్కడివారికి అవగాహన కల్పించడం జరిగింది. మొక్కలు నాటడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భాస్కర్, మధు, ఇర్ఫాన్, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### – జాతీయ భావాన్ని కలిగి ఉండాలి, సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలవాలి : తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నవాత్ సురేష్



రామాయంపేట మేజర్ న్యూస్ : ఉజ్వల విద్యాలయం రామయంపేట 1999–2000 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఈరోజు రామాయంపేట శారద బ్యాంకెట్ హాల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, 25 సంవత్సరాల సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ నవాత్ సురేష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత మీ అందరినీ కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులుగా మేము ఈరోజు మీ అందరినీ చూసి గర్వపడుతున్నాం. అందరు కూడా తమ కాళ్ళపై నిలబడి సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఇంతకంటే గర్వకారణం ఉపాధ్యాయులకు మరేది ఉండదు. అంతేకాకుండా మీరందరూ కుటుంబంలో మరియు సమాజంలో ఉత్తమ పౌరులుగా మెలగాలి, జాతీయత భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఉజ్వల విద్యాలయం నైతిక విలువలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అకాడమిక్ లో ఎంతో రాణించింది. దీనికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల కృషి ఎంతగానో ఉ ఒదన్నారు. ప్రధానోపాధ్యాయులు పోలీస్ దేవేందర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిర పడ్డారన్నారు. యోగలో జాతీయ స్థాయిలో రాణించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారన్నారు. మిమ్మల్ని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్తలుగా చూడటం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, కొవ్వూరు శ్రీనివాస్, ఏగొండ స్వామి, చక్రవర్తి, రమేష్, వారందరూ వారి యొక్క అనుభవాలను స్మృతులను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేమంతా చాలా అదృష్టవంతులం. ఆ రోజుల్లోనే కార్పొరేట్ స్థాయిలో ఉండే విద్యను మాకు అందించారు. ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో, అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు మాకు లభించడం వలనే మేమందరం ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నాము. తప్పకుండా ఎల్లప్పుడూ మీ అందరూ మా మనసులో ఉంటారని అన్నారు. గంగం సందీప్, తోట సతీష్, శిరీష్, ఎనిశెట్టి సతీష్ , సూదం సతీష్, రాకేష్, మాలతి, సమీనా ఆఫ్రిన్, శ్వేత, రాధిక, సంగీత శోభారాణి, అఖిల, శైలజ, స్వాతి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న డాక్టర్ మోహన్ నాయక్..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కాసీంపూర్ తండా కు చెందిన గోపాల్ నాయక్,తండ్రి హలియానాయక్, ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి

### - టి పి ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి




రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ బడులను బలోపేతం చేసి, చదువుల్లో ఆర్థిక, సామాజిక అంతరాలను తొలగించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రామాయంపేటకు పౌర స్పందన వేదిక ప్రచార జాతా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరికీ సమాన విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యా సంస్థలు బడుగు వర్గాలకు మాత్రమే పరిమితమయ్యాయని, అధిక ఫీజులతో ప్రైవేటు సంస్థలు సామాన్యులకు ఆర్థిక భారం కలిగిస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక ఆధారంగా, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, ఉచిత బస్సు సౌకర్యం, ప్రీ–ప్రైమరీ తరగతుల ఏర్పాటు, కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం కేటాయింపు వంటి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షులు మంగ, దణమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు కవిత, జిల్లా అధ్యక్షులు పద్మారావుతో పాటు భీమ్లా నాయక్, సుధాకర్, కనకరాజు, యేసయ్య, భూషణం, శ్రీనివాస్, డాక్య, వాసురం, నాయుడు, యాదయ్య, నర్సింలు, గణేష్, ప్రభాకర్, ప్రేమాకుమార్ తో పాటు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి లీలా గ్రూప్ చైర్మన్ ఆర్థిక సహాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన 9వ వార్డు నివాసి దాకి భీమయ్య, ఒకటో వార్డు నివాసి చేవూరి దుర్గయ్యల కుటుంబాలకు, లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. భవిష్యత్తులో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే, తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, లీల గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్, స్థానిక నాయకులు జలగడుగుల శ్రీనివాస్, బసన్నపల్లి శ్రీనివాస్, ఎర్రగొల్ల శ్రీనివాస్, బైరం కుమార్, శ్రీకాంత్, రాజు, బాబు,సాయి, వినయ్, స్వామి తో పాటు పలువురు ఉన్నారు.

## మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక..



రామాయంపేట మేజర్ న్యూస్ : మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రభారీగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ మోడీ గత 11 సంవత్సరాలలో కాంగ్రెస్ 60 సంవత్సరాల చేసిన అభివృద్ధిని దాటిందని అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందాలని కోరారు.అనంతరం మండల నూతన కార్యవర్గమును ఎన్నుకున్నామన్నారు. ఉపాధ్యక్షులుగా తీగల స్వామి గౌడ్,పొన్నబోయిన ప్రవీణ్ కుమార్,పప్పుల సిద్ధరామ్ రెడ్డి, మాదావత్ నరేష్,ప్రధాన కార్యదర్శులుగా నరేష్ మహంకాళి,దొంతర బోయిన శ్రీకాంత్,కార్యదర్శులుగా అక్కల నవీన్,నెంటూరి రమేష్,శేరి స్వప్న,ముష్టి శంకర్,కార్యవర్గ సభ్యులుగా నక్క స్వామి,మావురం లక్ష్మణ్, పోల్ పెద్ద శీను, పెంజర్ల ఎల్లం,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు శంకర్,రేగుల కుమార్,బక్కోల్లకుమార్, ప్రణయ్ కుమార్, రమేష్, రామచంద్రం,సతీష్,స్వామి, మధు, శీను,భాస్కర్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.